మండల విద్యాధికారిగా వనం సత్యనారాయణ

దశ, నడిగూడెం : నడిగూడెం మండల విద్యాధికారిగా వల్లాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న వనం సత్యనారాయణ మండల విద్యాధికారిగా పదోన్నతి పొంది శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు పనిచేసిన ఎంఈఓ భాజ ఉపేందర్, ఉపాధ్యాయులు నూతన ఎంఈఓ ను శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి రామదాసు నాగరాజు, బాబు, సుబ్బారావు ఎం ఆర్ సి స్టాప్ నాగరాజు రాజశేఖర్ రామారావు గురుస్వామి గోవర్ధన్ అంజన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం: రేవూరి ప్రకాష్ రెడ్డి

- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం

దశ, పరకాల: గీసుగోండ మండలం గంగాదేవి పల్లి మరియు సింగ్య తండా(దస్రు తండా)గ్రామాలలో నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

దశ, దౌల్తాబాద్: సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని గోవిందపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పల అశోక్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, గోవిందపూర్ సర్పంచ్ దాస్, గువ్వలేగి సర్పంచ్ శేఖర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీసీనియర్ నాయకుడు జనార్దన్ రెడ్డి,మృతుడు ఉప్పల అశోక్ కుటుంబాన్నిపరామర్శించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ప్రమాద వివరాలు అడిగి తెలుసుకుని అశోక్ మృతి బాధాకరమని బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రమౌళి గౌడ్,బిఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సాగర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఏపీ పోలీసుల కస్టడీకి మోస్ట్ వాంటెడ్ క్రిమినల్

దశ, ముంబై: విదేశాలకు పారిపోయినా చట్టం నుంచి తప్పించుకోలేరు. కొంచెం ఆలస్యమైనాసరే తప్పు చేసిన వారు ఏదో ఓ రోజు పోలీసుల చేతికి చిక్కక తప్పదని మరోసారి నిరూపితమైంది.ఆంధ్రప్రదేశ్లో నమోదైన పలు కీలక కేసుల్లో ప్రధాన నిందితుడు, మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ఎద్దుల అనిల్ కుమార్ రెడ్డిని సీబీఐ ఎట్టకేలకు భారత్కు తీసుకువచ్చింది. అంతర్జాతీయ స్థాయిలో సాగిన ఈ ఆపరేషన్లో ఇంటర్పోల్ సహా ఆపరేషన్ యూనిట్ , విదేశీ వ్యవహారాల శాఖ, అబుధాబి నేషనల్ సెంట్రల్ సమన్వయంతో ఈ తరలింపు ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది.దుబాయ్ పోలీసులు అనిల్ కుమార్ రెడ్డిని ప్రత్యేక భద్రత మధ్య హైదరాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి తీసుకువచ్చారు. అక్కడ సీబీఐ అధికారులకు అప్పగించగా, ప్రాథమిక విచారణ అనంతరం నిందితుడిని ఏపీ పోలీసుల కస్టడీకి అప్పగించారు. మోసం, నేరపూరిత విశ్వాస ఘాతుకం, బెదిరింపులు వంటి తీవ్రమైన ఆరోపణలు అనిల్ కుమార్ రెడ్డిపై ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆయనపై పలు కేసులు నమోదు కావడంతో, చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకోవడానికి 2022లో ఆయన విదేశాలకు పరారయ్యారు.అనిల్ కుమార్ రెడ్డిని పట్టుకునేందుకు ఏపీ పోలీసుల అభ్యర్థన మేరకు సీబీఐ రంగంలోకి దిగింది. 2022 సెప్టెంబరు 5న ఆయనపై ఇంటర్పోల్ ద్వారా 'రెడ్ కార్నర్' నోటీసు జారీ చేయించారు.

డ్రైవర్ల కంటి చూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను నివారించగలం

- వరంగల్ సిపి
- ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

దశ, హనుమకొండ: డ్రైవర్ల కంటి చూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్`ఆలైవ్ రెండవ విడతలో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో ములుగు రోడ్డులోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.స్థానిక రిజినయన్ ఐ హస్పటల్, శరత్ ఐ హస్పటల్, కీర్తి హస్పటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోని కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరానికి సుమారు నాలుగు వందలకుపై ఆటో డ్రైవర్లు కంటి పరీక్షలు నిర్వహించుకోగా, మూడు వందలకుపై డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేయడం జరింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఆరైవ్`ఆలైవ్ ప్రారంభించడం జరిగిందని. రోడ్డు నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకమని,

ముఖ్యంగా వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్రజలను తరలించే ప్యాసింజర్ వాహనాలకు చెందిన డ్రైవర్లు తమ కంటి చూపుపై మరింత శ్రద్ధ వహించాలని, పబ్లిక్ ట్రాన్స్పోర్టు వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులను వారి గమ్య స్థాలను క్షేమంగా చేరవేయాల్సిన బాధ్యత డ్రైవర్లపై వుందని, ముఖ్యంగా కంటి చూపుతో బాధపడే వారు వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అస్కారం అధికమని, రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు సైతం నిరంతం కంటి పరీక్షలు నిర్వహించుకోవడం క్షేమకరమని.

అదే విధంగా కంటి చూపు బాగుంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను గుర్తించడం ద్వారా సురక్షితంగా డ్రైవింగ్ చేయగలమని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేసారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ట్రాఫిక్ అదనపు డిసిపి ప్రభాకర్ రావు, ఏసిపిలు సత్యనారయణ,నర్సింహారావు,ట్రాఫిక్ఇన్స్పెక్టర్లు సుజాత,సీతా రెడ్డి,వెంకన్న,మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ కరుణాకార్, డాక్టర్లు శ్రీదేవి,డా.దిలిప్,రంజన్ కుమార్ వారి సిబ్బంది పాల్గోన్నారు.



ప్రశాంతంగా ఇంగ్లీష్ పేపర్ పరీక్ష నిర్వహణ

- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు

దశ, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల భాగంగా శుక్రవారం నిర్వహించిన ఇంగ్లీష్ పేపర్-I పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. జనరల్ విభాగంలో 7,612 మంది, వృత్తి విద్య విభాగంలో 1,872 మంది కలిపి మొత్తం 9,484 మంది విద్యార్థులు ఉండగా అందులో జనరల్ విభాగంలో 7,365 మంది, వృత్తి విద్య విభాగంలో 1,677 మంది కలిపి మొత్తం 9,042 మంది విద్యార్థులు హాజరైనట్లు వివరించారు. జనరల్ విభాగంలో 247 మంది, వృత్తి విద్య విభాగంలో 195 మంది కలిపి మొత్తం 442 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాలలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. ప్రశ్నాపత్రాల పంపిణీ, పర్యవేక్షణ, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు.

నేరెడ్మెట్ బస్టాప్ వద్ద మద్యం దుకాణంతో ఇబ్బందులు

- ఎక్సైజ్ శాఖకు మహిళా సంఘాల ఫిర్యాదు

దశ న్యూస్, మేడ్చల్ మల్కాజిగిరి: నేరెడ్మెట్ క్రాస్ రోడ్డులోని శ్రీ కాలనీ బస్టాప్ మరియు ఫుట్ ఓవర్ బ్రిడ్జి సమీపంలో నిర్వహిస్తున్న '9 వైన్స్' మద్యం దుకాణం కారణంగా స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళా సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. అడ్వకేట్ వి. ప్రసన్న నాయుడు నేతృత్వంలో మహిళా ప్రతినిధులు శుక్రవారం ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మల్కాజ్గిరి జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. పబ్లిక్ బస్టాప్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి వంటి అత్యంత రద్దీ ప్రాంతాల్లో మద్యం దుకాణం కొనసాగడం వల్ల నిత్యం మద్యం మత్తులో ఉన్నవ్యక్తుల న్యూసెన్స్ పెరిగిపోతోందని తెలిపారు.

ప్రధాన సమస్యలు

*మహిళల భద్రతకు ముప్పు బస్టాప్ వద్ద వేచి ఉండే మహిళలు, విద్యార్థినులపై మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, దీంతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.

పాదచారులకు ఆటంకం

ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై మద్యం సేవించిన వారు గుంపులుగా చేరి రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారని, అపరిశుభ్రత పెరిగిందని తెలిపారు.

నిబంధనల ఉల్లంఘన

బహిరంగ ప్రదేశాలు, బస్టాప్లు వంటి సున్నితమైన ప్రాంతాల సమీపంలో మద్యం విక్రయాలు జరపడం ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రజారోగ్యం, భద్రత దృష్ట్యా ఎక్సైజ్ అధికారులు తక్షణమే స్పందించి దుకాణంపై విచారణ జరపాలని వారు కోరారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సదరు మద్యం దుకాణం లైసెన్స్ను రద్దు చేయాలని లేదా ఆ ప్రాంతం నుంచి ఇతరత్రా తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వి. ప్రసన్న నాయుడు, కె. గీతామూర్తి, అంజలి దేవి తదితర మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



To
The Excise Officer
Excise Department,
Medchal/Malkajgiri District.

27-02-2026

Subject: Complaint Regarding "9 WINES" Shop Operating at Public Bus Stop:

Respected Sir,

I V.Prasanna Naidu, Advocate, R/o : Defence Colony, Neredmet,Ph:9849339000.

I would like to bring to your kind attention that a wine shop is operating at public bus stop and a foot over bridge located at Sri colony, Neredmet Cross road.

The presence of this "9 WINES" shop at a public bus stop is causing serious inconvenience and concern to commuters including women, children, students and elderly persons. There are frequent gatherings of intoxicated individuals in and around the bus stop leading to Public nuisance and disturbance and there are no Safety concerns for passengers, Harassment and inappropriate behaviour, Unhygienic conditions in the area. A public bus stop is meant for safe travel and public convenience. The operation of a liquor outlet at such a location appears inappropriate and may be in violation of excise rules and public safety norms.

There is a foot over bridge which is meant for safe pedestrian movement, especially for school children, women, senior citizens and daily commuters. The operation of a 9 WINE shop at such a sensitive public place is causing serious inconvenience and public nuisance. Due to this shop, there are frequent gatherings of intoxicated persons on and around the bridge area resulting in obstruction of pedestrian movement and there are no Safety risks for women and children, Littering and unhygienic conditions, Fear and discomfort among commuters.

I wish to lodge a formal complaint regarding "9 WINES" shop situated at the foot over bridge at Neredmet Bus stop.

I kindly request the Excise Department to conduct an immediate inspection of the said premises and take necessary action as per the law to relocate or cancel the license if violations are found.

I hope the department will treat this matter as urgent and take appropriate steps to ensure public safety.

Thanking you,

Yours sincerely,
V.PRASANNA NAIDU

TELANGANA STATE

మావోయిస్టుల కండిషన్స్...

తుది దశకు దేశంలో మావోయిస్టు

దశ, హైదరాబాద్: దేశంలో మావోయిస్టు పార్టీ తుది దశకు చేరుకుంది. అగ్ర నాయకులు ఒకరి తర్వాత ఒకరు.. లొంగిపోవడంతో మావోయిస్టు పార్టీ పరిస్థితి దారుణంగా మారింది. 1967లో పశ్చిమ బెంగాల్ లోని, నక్సల్ బరీలో పుట్టిన మావోయిస్టు ఉద్యమం.. ఇప్పుడు చివరి దశకు చేరుకుంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ దెబ్బకు మావోయిస్టులు లొంగిపోవడం లేదా చచ్చిపోవడమో అన్నట్లుగానే, గత రెండు.. మూడు ఏళ్ల నుంచి కాలం గడుపుతూ వస్తున్నారు.ఇక తెలంగాణ ప్రభుత్వం మావోయిస్టులకు అండగా నిలబడటంతో.. పెద్ద ఎత్తున కీలక మావోయిస్టు నాయకులందరూ తెలంగాణ వచ్చి లొంగిపోయే ప్రయత్నం చేస్తున్నారు. నిన్న దేవ్ జి బడే చొక్కారావు, నూనె నరసింహారెడ్డి, మల్లా రాజిరెడ్డి వంటి వారు తెలంగాణ డిజిపి ఎదట లొంగిపోయారు. దీనితో ఇప్పుడు మావోయిస్టు పార్టీ కీలక

నేత గణపతి ఎక్కడున్నారు అనే దానిపైనే చర్చ జరుగుతోంది. గణపతి ప్రస్తుతం అనారోగ్య సమస్యలతో నేపాల్ లో ఉన్నట్లుగా భావిస్తున్నారు. 2018 లో పార్టీ బాధ్యతలను నంబాలకు అప్పగించిన తర్వాత ఆయన.. ఒడిస్సా మీదుగా బీహార్ చేరుకుని అక్కడి నుంచి నేపాల్ వెళ్ళినట్లు భావిస్తున్నారు. ఇప్పటికే ఆయన తెలంగాణ పోలీసులతో చర్చలు కూడా జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తనను కేంద్ర బలగాలకు అప్పగించోద్దని.. ఆయన షరతు విధించినట్లు సమాచారం. దశాబ్దాల పాటు మావోయిస్టు ఉద్యమాన్ని ముందుండి నడిపించారు గణపతి. ప్రస్తుతం అనారోగ్యంతో కదలలేని స్థితిలో ఉన్న ఆయన, బీహార్ మీదగా నేపాల్ వెళ్లిపోయినట్లు సమాచారఆయన కూడా లొంగిపోతే దేశంలో మావోయిస్టు పార్టీ పూర్తిగా అంతిమ దశకు చేరుకున్నట్లే.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

- విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

దశ, చిన్నంబావి: చిన్నంబావి మండలం దగడపల్లి గ్రామపంచాయతీలోని జడ్పీ హైస్కూల్లో ఈ రోజు విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రదర్శనలో పాల్గొని స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ గోవిందు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా విద్యార్థులు స్వయం పరిపాలనలో ఆసక్తిగా పాల్గొని, ఉపాధ్యాయులుగా బోధించడం సంతోషకరమైన అనుభవం అని తెలిపారు. విద్యార్థులు చదువులలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మంచి ఉద్యోగాలను సంపాదించి తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని ఆయన కోరారు.

ఏఐటీయూసీ తోనే కార్మిక హక్కులకు రక్షణ

దశ, భద్రాద్రి కొత్తగూడెం: ఏఐటీయూసీ తోనే కార్మిక హక్కులకు రక్షణ అని బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య అన్నారు. శుక్రవారం కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం స్థక్చర్ మీటింగ్ చైర్మన్ స్థాయిలో గుర్తింపు కార్మిక సంఘంగా తమ యూనియన్ చర్చలు జరిపి అనేక హక్కులు సాధించామని తెలిపారు. బ్రేడ్ మెన్స్ మైనింగ్ స్టాఫ్ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ అన్ఫిట్ అయితే సర్వీస్ లో వారిని జనరల్ మజ్దూర్ లు గా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించి వారికి ఆర్థిక నష్టం జరగకుండ వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ అటువంటి టెక్నీషియన్ మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులకు నేడు సర్వీస్ లో కూడా సుటబుల్ జాబ్ ఇప్పించామని తెలిపారు.

అందులో భాగంగా అనారోగ్య కారణాల వల్ల వెల్డర్ గా మెడికల్ అన్ఫిట్ అయి జనరల్ మజ్దూర్ గా డిప్రోమోట్ చేయబడి ఏరియా వర్క్ షాప్ లో పని చేస్తున్న జాన్సన్ అనే కార్మికుడి తిరిగి వెల్డర్ గా డెసిగ్నేషన్ ఇప్పించిన ఘనత తమ యూనియన్ సాధించిన విజయమని అని ఆయన తెలిపారు. ఆఫీస్ బేరర్ సందేబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారం కొరకు తమ యూనియన్ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని తెలిపారు. అధికారం ఉన్న లేకపోయినా కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించేది ఏఐటీయూసీ ఎర్రజెండానేనని ఆయన అన్నారు.

పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ వర్క్ షాప్ లోని పలు సమస్యల పరిష్కరించాలని ఏరియా వర్క్ షాప్ లో క్లర్క్ ల ఖాళీలను భర్తీ చేయాలని ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని కార్మికులు వడదెబ్బకు గురి కాకుండా మజ్జిగ ప్యాకెట్ లు ఇవ్వాలని సెక్షన్ లలో కూలర్ లు ఏర్పాటు చేయాలని తీవ్ర అనారోగ్య కారణాల వల్ల మెడికల్ బోర్డుకు పెట్టుకునే కార్మికులకు సర్వీస్ తో సంబంధం లేకుండా వారిని మెడికల్ బోర్డు కు అనుమతించి కారుణ్య నియామకాల ద్వారా వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర సమస్యల మీద వర్క్ షాప్ డిజిఎం క్రిస్టోఫర్ కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన డి జిఎం క్రిస్టోఫర్ పై అధికారులకు మెమొరాండం పంపించి సమస్యల పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో

ఆఫీస్ బేరర్ గుమ్మడి వీరయ్య పిట్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, గుమ్మడి మురళి, కరుణాకర్, మెంగనిరోషన్, సత్యనారాయణ, సముద్రాల శ్రీనివాస్, జాన్సన్, శ్రీనివాస్, హరీష్, కళ్యాణ్, కిరణ్ కుమార్, సలిగంటి శ్రీనివాస్, రాజయ్య, బాలరాజు, కస్తూరి రమేష్, సత్యనారాయణ, మెంఘని అశోక్, బొజ్జ వెంకటస్వామి, నరేందర్, టి ఆర్ ఎస్ రాజు, రమేష్, చంద్రశేఖర్, అత్తార్ పాషా, కిరణ్ కుమార్, ఉమా స్పందన, వాసంతిక, భూపతి రమణ, వెంకటేశ్వర్లు, నరేష్, రామ్ ధని, ప్రవీణ్, పరశురాములు, ముజాహిద్దీన్, చంద్రశేఖర్, అశోక్, అయిమోన్స్, గౌస్, మహేష్, రమేష్, కిషన్, జయరాజు, యేసురత్నం, తుమ్మల శ్రీనివాస్, సందు మహేశ్వర రావు, స్వామి, అంకుష్, సురేష్, ఈశ్వర్ రావు, కిరణ్, అజ్గార్ అలీ, బాబాదిన్, జయరాజు, శామ్యూల్ సుధాకర్, రియాజ్, అల్తాఫ్, శ్రీహరి పరశురాములు, కనకయ్య సంపత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులు మా సమస్యలను పరిష్కరించండి

❖ మీటర్ రీడర్స్ వర్కర్లు



దశ, తుంగతుర్తి: తుంగతుర్తి మండల కేంద్రం పలు గ్రామాలలో సెక్షన్ చెందినపనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ వర్కర్లు మా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తుంగతుర్తి ఏఈ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మీటర్ రీడర్స్ వర్కర్లు మాట్లాడుతూ...రోజురోజుకు బిల్లింగ్ తేదీలను కుదించడమే కాకుండాNPDCL పరిధి బిల్డింగు పూర్తి అయిన తర్వాత మిగతా పని దినాలు కల్పించడం జరుగుతుందని, అదే విధంగాSPDCL పరిధిలో కూడా NPDCL మాదిరీగానే పని కల్పించవలసిందిగా ఎన్నోసార్లు పై అధికారులకు వినతి పత్రం అందజేసి మా సమస్యలను పరిష్కరించాలని దృష్టికి తీసుకెళ్లాం ఇంతవరకు ఎలాంటి స్పందించలేదు. మా సమస్యలు ను పరిష్కరించి, న్యాయం చేసేంతవరకు బిల్లింగ్ పనులను చేయలేమని అన్నారు, కావున ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మీటర్ లీడర్స్ వర్కర్లు అనే బోయిన సంతోష్, ఇరుగు పుల్లయ్య ,షేక్ జిలాని, మల్లె పాక గణేష్, ధరావతు చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం

❖ నడిపే వారిపై..ఇచ్చేవారిపై చర్యలు తప్పవు: సిఐ రామకృష్ణారెడ్డి

దశ న్యూస్, మునగాల: మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్లరోడ్డుపై ప్రమాదాలు అధికమవుతున్నాయని కావున వాహనాలు నడిపే మైనర్లపై , వారికి వాహనాలు ఇచ్చేవారిపై కూడా చర్యలు తప్పవని మునగాల సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలో 65వ నెంబర్ జాతీయ రహదారి పై మొద్దులచెరువు స్టేజి వద్ద సిఐ ఆధ్వర్యంలో పోలీసు నాఖాబంది నిర్వహించి తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ,పోలీస్ శాఖ రోడ్డు భద్రత పట్ల అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేసుకున్నప్పటికీ అనేక చోట్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఈ రోడ్డు ప్రమాదాలకు కారణం వాహనదారుల, ప్రజల అజాగ్రత్త, మానవ తప్పిదం అని అన్నారు. రోడ్డు నియమాలు ముందస్తు జాగ్రత్తల పట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తనిఖీలు చేపట్టామని అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. పిల్లలకు వాహనాలు ఇస్తే సరదా కాస్తా విషాదమవుతుందని గుర్తు చేశారు. వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతూ ఇతరులను కూడా ప్రమాదాలకు గురి చేస్తున్నారని ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు బి కేటగిరి వేతనాలను చెల్లించాలి

❖ ఏఐటియుసి రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య

దశ, భద్రాద్రి కొత్తగూడెం: నగరపాలక సంస్థల పరిధిలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు బి కేటగిరి వేతనాలను చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని బిల్డింగ్ ఆఫీస్ తో పాటు వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న కంటార్డ్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మున్సిపాలిటీలను అప్గ్రేడ్ చేస్తూ కార్పొరేషన్లుగా మార్పు చేసిన నేపథ్యంలో కార్పొరేషన్ పరిధిలో నివసిస్తున్న ప్రజల అవసరాల నేపథ్యంలో పెరిగిన ఖర్చులను దృష్టిలో పెట్టుకొని సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ప్రస్తుతం చెల్లిస్తున్న సీ కేటగిరి వేతనాలు స్థానంలో బి కేటగిరి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా విడుదల చేసిన కనీస వేతనాల జీవోలో పేర్కొన్నట్లుగా ఏ బి సి గా విభజించిన కేటగిరీలలో ప్రస్తుతం కార్పొరేషన్ గా కొత్తగూడెం మున్సిపాలిటీ ఏర్పడినందున తక్షణమే బి కేటగిరి వేతనాలు చెల్లించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం సానుకూలంగా ముందుకు రావాలని లేబర్ అధికారులు దీనిపై చర్యలు తీసుకొని అమలకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నరసింహా, వినోద, అనసూర్య, శాంత, లక్ష్మి, సంజీవరావు, రమణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

❖ యువత బాధ్యతతోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం
❖ అవగాహన కార్యక్రమంలో వక్తలు*
❖ నిర్లక్ష్య డ్రైవింగ్‌కు చెక్ చెప్పాలి: మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతపై ప్రత్యేక సదస్సు

దశ న్యూస్, మేడ్చల్ మల్కాజ్గిరి: యువతలో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించాలనే లక్ష్యంతో మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అడవి రాజు మాట్లాడుతూ, విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. యువత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయి అవినాష్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు నిర్లక్ష్యంగా వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ ధరించకపోవడం, సీటుబెల్ట్ వినియోగించకపోవడం వంటివని వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ ఎం. వేణుగోపాల్ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తూ, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదని సూచించారు. ప్రమాదాలు సంభవించినప్పుడుఎలాస్పందించాలి,గాయపడిన వారికి తక్షణ సహాయం ఎలా అందించాలి అనే అంశాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్ బాబు, అధ్యాపక బృందం సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తాను ...అందరూ సహకరించగలరు

❖ మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది.

దశ, సూర్యాపేట ప్రతినిధి : సూర్యాపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి వున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. శుక్రవారం నాడు మున్సిపల్ చైర్మన్ గా మొరిశెట్టి నివేదిత లక్ష్మాది పదవి భాధ్యతలు చేపట్టారు. సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఉదయం11:30 నిమిషాలకు మొరిశెట్టి నివేదిత లక్ష్మాది మున్సిపల్ చైర్మన్ గా పదవి భాధ్యతలు చేపట్టారు. వేద పండితుల ఆశీర్వచనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్ లు పాల్గొన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ లో 15 వ ఆర్ధిక సంఘం నిధులతో మున్సిపాలిటీలో మంచినీటి సరఫరా కు సంబంధించిన ఫైల్ పై చైర్ పర్సన్ తొలి సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, రాజకీయ నాయకులు, వ్యాపారులు, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొని చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది మాట్లాడుతూ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి నిధులు తీసుకుని వచ్చి సూర్యాపేట మున్సిపాలిటీ ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. దశల వారి గా మున్సిపాలిటీ ని అభివృద్ధి చేస్తామని, పారిశుద్యం, మంచినీటి సరఫరా కు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. 48 వార్డులలో వున్న సమస్యలు తెలుసుకుంటామని, కౌన్సిలర్ లతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. శివారు ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని చెప్పారు.సూర్యాపేటను సుందరమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం కోసం ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ హన్మమంతరెడ్డి, ఇ ఇ కిరణ్, , డి ఇ సత్యారావు, టిపివొ సోమయ్య, ఆర్వో కళ్యాణి, సానిటరి ఇన్స్‌పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ లు గౌసుద్దిన్, ఎస్ ఎ స్ ఆర్ ప్రసాద్, యాదగిరి, మెప్మా ఇంఛార్జ్ శ్వేత, వార్డు ఆఫీసర్లు, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యలపై మంత్రి పొంగులేటికి వినతి

❖ ప్రజలపై పడుతున్న అదనపు భారం తొలగించాలని జేఏసీ డిమాండ్
❖ STP, లిఫ్ట్‌లు, జనరేటర్లు, నైన్త్ ఫ్లోర్ పై పెచ్చుల సమస్యలపై మంత్రి దృష్టికి ఫిర్యాదు

దశ న్యూస్, మేడ్చల్ మల్కాజిగిరి: తెలంగాణ డబుల్ బెడ్‌రూమ్ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయాల్లో నెలకొన్న పలు సమస్యలను జేఏసీ సభ్యులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రజలపై ఆర్థిక భారంగా మారుతున్న ఐదు ప్రధాన సమస్యలను మంత్రికి వివరించారు. మరుగునీటి శుద్ధి కేంద్రం (STP) నిర్వహణ వల్ల నెలకు రూ.5 నుంచి రూ.6 లక్షల వరకు ఖర్చు ప్రజలపై పడుతోందని, అందువల్ల STPను డ్రైనేజ్ వ్యవస్థలో కలిపి ఈ భారం తగ్గించాలని కోరారు. లిఫ్ట్‌లకు సంబంధించిన AMC ఖర్చును ప్రజలపై వేస్తే ఒక్కో 9 అంతస్తుల డబుల్ బెడ్ రూమ్ భవనం సముదాయంపై రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు భారం పడే అవకాశం ఉందని తెలిపారు.

ప్రస్తుతం చాలా లిఫ్ట్‌లు పనిచేయడం లేదని, సంబంధిత కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి లిఫ్ట్‌లు సక్రమంగా పనిచేసేలా చేసిన తర్వాతే ప్రజలకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పలు ప్రాంతాలకు ఇప్పటికీ డీజిల్ జనరేటర్లు రాలేదని, అయితే ప్రభుత్వం ఇప్పటికే సంబంధిత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించిందని పేర్కొన్నారు. వెంటనే జనరేటర్లు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూమ్ 9వ అంతస్తు పైన పెచ్చులు లేచిపోవడంపై ప్రజల తప్పు కాదని, ఇది కాంట్రాక్టర్లు మరియు సంబంధిత శాఖల బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మురహరిపల్లి డబుల్ బెడ్‌రూమ్ గృహాల ఆలస్యంపై కూడా మంత్రికి వివరించారు. ఈ సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి, త్వరలో ఫోన్ ద్వారా సమాధానం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు సందీప్, చర్లపల్లి డైరెక్టర్ జంగీర్ పాషా, చర్లపల్లి లబ్ధిదారుడు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by B.KALPANA and Printed at Kalpana Publications , Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505, and Published at Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505. Editor: B.KALPANA. PRGI.No.TGTEL/25/A4195. Cell 9848288850, namasteshekar@gmail.com